

# మంత్రి పదవి ఆశవహులకు సీఎం రేవంత్ కౌంటర్

## -ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యల ఆంతర్యం ఏమిటీ?

**సీఎం మాటలనే ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారా? తీరు మార్చుకోకపోతే నష్టమేనా? తెలంగాణ అధికార పార్టీలో ఏం జరుగుతోంది. ఎమ్మెల్యేల తీరుపై ముఖ్యమంత్రి వ్యాఖ్యల మర్మమేమిటీ? మరోసారి ఆ ఎమ్మెల్యే చేసిన కామెంట్లు ఎవరిని ఉద్దేశించినవి.?**

**సాయి సూర్య- తెలంగాణ బ్యూరో:**
రాష్ట్రానికి సుప్రీమ్ ముఖ్యమంత్రి. ఆయన సంతకం, ఆయన ఆదేశంతోనే పాలన సాగుతుంది. ఒక్క ఇషారా చేస్తే చాలు...అన్ని పనులు జరిగిపోతాయి. ఇప్పటి వరకు ఉన్న ముఖ్యమంత్రులందరూ ఇదే కొనసాగించారు. కానీ తెలంగాణలో ఇప్పుడు అధికార పార్టీలో ఆ ధర్పణం లేదా? సీఎం రేవంత్ రెడ్డి మాటలను కొంతమంది పెడచెవిన పెడుతున్నారా అంటే..అవుననే సమాధానం ముఖ్యమంత్రి వ్యాఖ్యలతోనే అర్థం అవుతోందంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. జానారెడ్డితో మావోయిస్టుల శాంతి చర్చల అంశం, పీస్ కమిటీ వినతి పత్రం తదితర అంశాలపై చర్చించారు. జానారెడ్డితో పాటు కే.కేశవరావు కూడా ఉన్నారు. కేకే, జానారెడ్డి పార్టీలో చర్చిస్తారని, కేంద్రం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకుంటారని సీఎం తెలిపారు. అలాగే అప్పట్లో మావోయిస్టులతో జరిగిన చర్చల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ఇక ఆ సమావేశం తర్వాత సీఎం మీడియాతో చిట్ చాట్ లో చాలా విషయాలు పంచుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ రజతోత్సవ సభలో కామెంట్లకు స్పందించారు. ఇక పనిలో పనిగా ఎమ్మెల్యేల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం అసహనం**

ఎమ్మెల్యేలు హైదరాబాద్ లోనే ఉంటూ టైమ్ పాస్ చేయడం సరికాదన్నారు. అంతేకాదు పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించారు. ఐతే ఈ మధ్య మంత్రిపదవుల అంశం పార్టీలో అగ్గిరాజేసింది. కొందరు అశవహులు బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. కొంతమంది హెచ్చరికలు కూడా చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏకంగా సీనియర్ నేత జానారెడ్డిని విమర్శించారు. ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ తర్వాత ఇన్ ఛార్జీ మీనాక్షి నటరాజన్ కు వివరణ కూడా ఇచ్చుకున్నారు. అలాగే మల్ రెడ్డి రంగారెడ్డి, శ్రీహరి, ప్రేమ్ సాగర్ రావు వంటి ఆశవహులు సైతం విమర్శల దాడి చేశారు. ఈ పరిణామాల మధ్య సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్తూ...సీఎల్పీ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనూ ఎమ్మెల్యేలను క్లాస్ పీకారు. కానీ తీరు మారలేదని ఇప్పుడు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారు. ఐతే జానారెడ్డిని కలిసింది మావోయిస్టుల శాంతి చర్చల అంశం అయినప్పటికీ...రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చిందా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పార్టీలో నేతలు. జానారెడ్డితో సమావేశం తర్వాత సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం వెనుక మర్మం ఏమిటని ఆలోచిస్తున్నారట. ఐతే తనను నమ్మిక అద్దంకి దయాకర్ వంటి వ్యక్తికి పదవి ఇప్పించానని...అలాగే మంత్రి పదవి ఆశిస్తున్నవారు సైతం నమ్మకం ఉంచాలని చెప్పకనే చెప్తున్నారా? అని చర్చించుకుంటున్నారు.



**ఇదిలా ఉంటే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తాజాగా చేసిన కామెంట్లు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి.**

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు బ్లాక్ భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల నాయకత్వంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటున్నామని తెలిపారు. ఐతే రాజగోపాల్ రెడ్డి ఈ తరహా కామెంట్లు చేయడం ఇది కొత్త కాదు. గతంలో చేసినప్పటికీ ...సీఎం రేవంత్ రెడ్డి కామెంట్లు బయటికి వచ్చిన కాసేపటికే రాజగోపాల్ రెడ్డి మాట్లాడం చర్చకు దారి తీసింది. మంత్రి పదవి పక్కన పెడితే...ఆయన ఏకంగా సీఎంనే టార్గెట్ చేస్తున్నారా అని కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయట.



# యాదవ,కురుమలకు సంఘభవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 28
ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామ కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. యాదవ కురుమలకు సంఘ భవనం మంజూరు చేయాలని వినతినివ్వగా ఆలకించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎలిమినేడు గ్రామంలో కురుమ యాదవ సంఘ భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి పంచాయతీరాజ్ డిఇకి ఎస్టిమేషన్ వేయమని ఆదేశాలు జారీ చేశారు. యాదవ, కురవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, కూర్మ యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కే మహేందర్, పట్నం బీరప్ప, ఎక్కే చంద్రయ్య, రాజు, బాలరాజ్, శివ శంకర్, యాదగిరి,గజ్జల శివ, వెంకటేష్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ జూనియర్ సివిల్ జడ్జికి వీడ్కోలు

## -గౌరవ సీనియర్ సివిల్ జడ్జికి స్వాగతం





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 28): షాద్ నగర్ కోర్టులో ఘనంగా గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కి వీడ్కోలు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కి స్వాగత కార్యక్రమం షాద్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవ దమేర ధీరజ్ కుమార్ కి తొర్రూరు కు ట్రాన్స్ఫర్ అవ్వడంతో వారికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ కోర్టు సివిల్ జడ్జి గౌరవ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డిని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు గారిఆధ్వర్యంలోసుస్వాగతం తెలుపుతూ..కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.జూనియర్ సివిల్ జడ్జి గౌరవ దమేర ధీరజ్ కుమార్ గారు చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉండిపోతాయి, సీనియర్ జూనియర్ న్యాయవాదులకు ఎంతో మందికి ప్రోత్సాహం అందించారు.వారుబదిలీ కావడంతో న్యాయవాదులంతా ఎంతో... బాధా హృదయం తో వీడ్కోలుపలుకుతూ..ఎక్కడకి వెళ్ళినా మీరు ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నాము.అని తెలిపారు.అలాగే సీనియర్ కోర్టు సివిల్ జడ్జి శ్రీమతి గౌరవ శ్రీ స్వాతి రెడ్డి కి కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని.వారు న్యాయవాదులందరిని చల్లని చూపు చూడాలని కోరుకుంటూ. సీనియర్ జూనియర్ న్యాయవాదులు,మహిళా న్యాయవాదులు.కోర్ట్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్ , జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అంతరం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్, కోశాధికారి యేల్. లింగం గౌడ్ , లేడీస్ సెక్రటరీ జయమ్మ , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, యం.విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్, పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో మేడే జరుపుకోవాలి

## -ఏఐటియుసిజిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు.




చింతపల్లి,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 28
139వ మేడే దినోత్సవాన్ని అమరవీరుల స్ఫూర్తితో జరుపుకోవాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ అమెరికాలో చికాగో నగరం లో కార్మికుల రక్తంతో తడిసిన పోరాట దినోత్సవమే ఈ మేడేను జరుపుకుంటున్నారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను, హక్కులను రద్దుచేసి పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటల పని మార్చడానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వారి కి కనీస వేతనం, పని భద్రత పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు లేవని కనీస వేతనాలకు నోచుకోక వారు దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ,స్కీం వర్కర్స్ ను క్రమబద్ధీకరించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనచట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. మేడే సందర్భంగా మండల%శీ% లోని అన్ని గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కోశాధికారి ఎండి జావిద్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యనిర్వాక కార్యదర్శి, షేక్. శంషోద్దీన్, సిద్దే వెంకటయ్య, ఊరే కృష్ణయ్య, పోలే హరికృష్ణ ,యాచారం యాదయ్య ,వెంకటయ్య ,ఆది మల్ల యాదయ్య ,ఆడెపు రాములు, జనీగల లింగమయ్య ,ఆది మల్ల రామస్వామి, ఆదిమల్ల పుల్లయ్య, మేకల వెంకటయ్య, వాకిటియాదగిరి, వాకిటి నరసింహ్మా ,ఎంట్ల పర్వతాలు, ముక్తాల రామకృష్ణ ,నల్ల వెంకటయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేడులో మేడే గోడ పత్రిక ఆవిష్కరణ

## -సిఐటియు మండల కన్వీనర్ బుగ్గ రాములు.

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 28 :మే డే ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు, ఐద్వా జిల్లా అధ్యక్షులు విజయమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఎలిమినేడులో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మే డే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు, జిల్లా అధ్యక్షులు విజయమ్మ మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని హేమార్కెట్ లో ఎంతోమంది కార్మికులు తమ రక్తాన్ని చిందించి 8గంటల పని దినాన్ని సాధించుకున్న సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో అనేక పోరాటాలు చేసి కార్మిక హక్కులను సాధించుకున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాయాలని చూస్తుందని ఆరోపించారు. నాటి కార్మిక వర్గం చేసిన పోరాటాల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి కార్మికుడు పోరాడాలని పేర్కొన్నారు. కార్మికుల హక్కులకు నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాదకరమైన 4లేబర్ కోడ్ ల రద్దుతోపాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మె లో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పోచయ్య, స్వామి, దేవయ్య, నరసింహ్మా, మల్లమ్మ, అండాలు, బుచ్చమ్మ, శారదమ్మ, కళమ్మ, రాములమ్మ, జంగమ్మ, సుగుణమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఉగ్రవాదాన్ని అణచివేయాలి...

## -సయ్యద్ గౌస్ పాషా

కొండమల్లేపల్లిసాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 28
భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణచివేయాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పాషా అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లి లో జమ్మూ కాశ్మీర్ లోని మహాల్గంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా, ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మ శాంతికి నివాళులర్పిస్తూ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సకల మతాలు అన్నదమ్ముల వలె అన్యోన్యంగా బ్రతుకుతున్న సమయంలో పాకిస్తాన్ ఉగ్రమూఖలు అలజడిని సృష్టించడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని సూచించారు. ఉగ్రదాడిలో చనిపోయిన భారతీయులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పించి వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారీ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా జనరల్ సెక్రెటరీ బండి నరేష్, జున్ను దయ, పెద్ది శెట్టి సత్యనారాయణ, ముస్ని అంజన్, గార్లపాటి శ్రీను, కుంభం గిరి గౌడ్, ఎండి అల్తాఫ్, ఎండి ఆరిఫ్, బీజేవైఎం నాయకుడు నెల్లికంటి గోపి ,ఓర్సు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఇబ్రహీంపట్నం,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 28
ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్, ఇబ్రహీంపట్నం 320 సి వారి ఆధ్వర్యంలో వేసవి కాలం సందర్భంగా చలివేంద్రం ప్రారంభించారు. సుమారు రోజు 700 లీటర్లు తాగు నీటిని , ప్రతి రోజు ఈ రెండు నెలల వేసవి కాలం అంతా నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సిహెచ్. నర్సింహ్మా, సెక్రటరీ లయన్ పండుగ బాలరాజ్, కోశాధికారి లయన్ భీమ్ రావ్, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప, లయన్ మెంబర్లు తాళ్ల మహేష్ గౌడ్, ఆలూరి వెంకటేష్, మల్లేష్ యాదవ్, ఆకుల సురేష్, లాయర్ జగన్, కె.వి రమేష్ రాజు, మహేష్ అప్ప, సింగం సుధాకర్, విహెచ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, దుశాసన, నర్సింహ్మా, సదానందం, ఆంజనేయులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణిలో ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (51) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ %-% 16, ఇతర శాఖలకు %-% 21, మొత్తం 51 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలి-ఏఐఎస్ఎఫ్



చేర్యాల,ఏప్రిల్29(
సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల పేరు మీద నడుస్తున్న శుభోదయ విద్యానికేతన్ పాఠశాల,ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు రెండు సంవత్సరాల నుండి నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే విద్యాశాఖ అధికారులు మూసివేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేస్తుందని చేర్యాల మండల కార్యదర్శి ఎస్ కె యాసిన్ అన్నాడు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ... పేద మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులను మోసం చేస్తూ శుభోదయ పాఠశాల పేరు మీద నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ఎలాంటి పర్మిషన్ ఇవ్వకుండా యదేచ్ఛగా నడుస్తున్న,కనీసం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ పట్టించుకోకపోవడం దారుణమని అన్నాడు. చేర్యాలలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలను మూసివేసి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి శ్రీ చైతన్య పేరుతో ప్రచారం నిర్వహిస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



చేర్యాల,ఎప్రిల్29
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని అనుసరించి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయుడు ఉప్పల ప్రభాకర్,మేడిచెల్మి అయోధ్య తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల గురించి విద్యార్థులకు,తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి,బూరుగు సత్యనారాయణ,రాధబాయ్,కృష్ణమూర్తి,దాసరి సమ్మయ్య,ప్రేమ్ కుమార్,రాజయ్య,నరేష్,సరోజినీదేవి,భవాని,ఏఏపీసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో నడుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



(నారాయణ ఖేడ్
ఈనెల 29న సంగారెడ్డి లో పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలి అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యం, మోషప్ప లు మాట్లాడుతూలి మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినారని విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష,అంటరాని వ్యతిరేకంగా పోరాడినారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని అన్నారుఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగాఆట,పాట,సాంస్కృతిక కార్యక్రమాలు,నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది జేబీ రాజు, బహుజన వాగ్గేయకారులు ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నారని జిల్లాలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసంగిస్తారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## సై టీబి నివారణ పరీక్షలు చేసుకోవాలి

(జహీరాబాద్
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్ క్షయ వ్యాధి కేంద్రంలో సై టిబి నిర్ధారణ పరీక్ష ప్రారంభించటం జరిగింది. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఉన్న రోగులతో కలిసి ఉన్న 18 సంవత్సరాలు నిండిన అందరికి సై టిబి నిర్ధారణ పరీక్ష ద్వారా గుర్తించి క్షయ వ్యాధి నివారణ మందులు ఇవ్వటం జరుగుతుంది. ఈ యొక్క సై టిబి పరీక్షలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా నిర్వహించటం జరుగుతుంది. ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ మానస, డాక్టర్ మహమూద్ అలీ, డాక్టర్ షరీఫ్ సిబ్బంది జేమ్స్, షాకీర్, బండి.సుధాకర్, దండయ్య, మరియు సూపర్వైజర్ గౌస్ పాషా, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## బసవ జయంతి వేడుకలకు ఆహ్వానం



(అందోల్
మహాత్మా బసవేశ్వరుడి 892 వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జోగిపేట పట్టణ లింగాయత్ సమాజం నాయకులు సులుగంటి సత్యవ్రత్ పెన్ గన్ తో మాట్లాడుతూ అన్నారు. అందులో భాగంగానే ఆందోల్ ఎమ్మార్వో ఉమాశంకర్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 30 న పట్టణ వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంకు మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మొదట ర్యాలీగా వచ్చి బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు చేసి ఆ తరువాత అన్న ప్రసాద వితరణ ఉంటుందని దయచేసి వీరశైవ లింగాయత్ సమాజం తో పాటు అందరిని పేరు పేరున ఆహ్వానం పలుకుతునట్లు సత్యవ్రత్ తెలిపారు. ఆయన వెంట సంగప్ప, యువ నాయకులు రవిప్రకాష్,గున్నాల రమేష్,కడుగుర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచాంతంగా ముగిసిన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష :

(రాయికోడ్
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది అని పరీక్షల నిర్వహణ అధికారి ఖైరత్ అలీ చెప్పడం జరిగింది. ఉదయం జరిగిన ఆరవ తరగతికి 117మంది విద్యార్థులకు 106మంది విద్యార్థులు అనగా తొంబై శాతం, మధ్యాహ్నం జరిగిన ఏడవ తరగతి కీ 26 మంది కీ 21మందికి ఎనిమిదవతరగతికి 29మందికి 27మంది, తొమ్మిదవ తరగతికి 14మందికి 12మంది హాజరు కావడం జరిగింది





## మే డే స్ఫూర్తితో మే 20న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

(జహీరాబాద్
ప్రపంచ కార్మిక దీక్ష దినోత్సవం మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోర్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాల కాపాడుకోవడానికి మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, మేడెను ఘనంగా జరపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ కార్మిక వర్గానికి సిఐటియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం శ్రామిక్ భవన్ లో సిఐటియు జహీరాబాద్ ఏరియా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల గుండెకాయ లాంటి కార్మిక చట్టాలను రద్దు చేసి పూర్తిస్థాయిలో కార్మికులను నట్టేట ముంచే, బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని అందుకు కార్మిక చట్టాలు రావడానికి కారణమైన మేడేను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, మే 1న సిఐటియు అనుబంధ యూనియన్లు, మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణలు నిర్వహించి ఘనంగా జరపాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటీ యు నాయకులు రాజిరెడ్డి, గౌరమ్మ, నందమ్మా, నరేష్, యాల్లప్ప , నారాయణ, యశోదమ్మ, తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం





(సంగారెడ్డి
కంది జడ్పీ ఎస్ ఎచ్ ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 31 వ వార్షికోత్సవ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంను వెంకట లక్ష్మమ్మ టెంపుల్ కలివేముల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అందరు పాల్గొని ఒకరి నొకరి యోగక్షేమాలు తెలుసుకొని సంతోషంగా గడపడం జరిగింది. ఈ సందర్బంగా తోటి విద్యార్తులు స్నేహితులు ఆపదలో ఉన్నపుడు పూర్వ విద్యార్థులుగా అందరు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. పూర్వ విద్యార్థుల సమావేశం వలన తోటి స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే అని ఈ సందర్భంగా అందరు అన్నారు. ఇందులో భాగంగానే హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా స్నేహితుల కష్టాలలో ఆపదలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం దుర్గయ్య, బాబురావు, దశరథ్ రెడ్డి, లక్ష్మయ్య, సురేష్, సురేష్ కుమార్, బిక్షపతి, మల్లేశం, శంషాద్దిన సాజిద్ అలీ, అలీమోద్దిన, గోపాల్, కొండల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పాండు,కృష్ణ, మానయ్య సూర్యకాంత్, శ్రీశైలం,అంజయ్య, మేదరి శ్రీనివాస్, వడ్డే నర్సింలు, మల్లేశం దుర్గయ్య, రాధ, కవిత రెడ్డి సుశీల, వనజ రెడ్డి, స్వరూప, విజయలక్ష్మి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### - ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆనంద్



(నారాయణఖేడ్
మే డే ఉత్సవాలు సందర్భంగా ఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వంట ఆర్పు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నాటినుండి నేటి వరకి కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి దత్తు రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

